**భారత సర్వోన్నత న్యాయస్థానం**

19 నవంబర్, 1991

ఇ బాలకృష్ణమ నాయుడు

వర్సెస్

స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

సమానమైన అనులేఖనాలు: AIR 1992 SC 1581, 1992 CriLJ 2328, 1992 Supp (3) SCC 71

తీర్పు చెప్పిన న్యాయమూర్తి: ఎస్ ఆర్ పాండియన్ జె

బెంచ్ : ఎస్ ఆర్ పాండియన్, ఎంఎఫ్ బీవీ

తీర్పు

1. రెండు SLPలలో అనుమతి మంజూరు చేయబడింది.

2. SLP (Crl) No 2448/90 నుండి ఉత్పన్నమవుతుంది 1991 యొక్క క్రిమినల్ అప్పీల్ No .748 ద్వారా దాఖలు చేయబడింది బాలకృష్ణమ నాయుడును ట్రయల్ కోర్టు ముందు నిందితుడు నంబర్ 1గా ఉంచారు. క్రిమినల్ అప్పీల్ నంబర్ 618/1989లో ఆంధ్రప్రదేశ్ హై కోర్టు సెక్షన్ 306, IPC క్రింద ఇచ్చిన తీర్పు సరైనది కాదు అని, అప్పీలుదారు యొక్క నేరారోపణను హై కోర్టు రద్దు చేసింది మరియు బదులుగ సెక్షన్ 498A, IPC క్రింద అతనిని దోషిగా నిర్ధారించి , అతనికి ఒక సంవత్సరం పాటు కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ. 2,000/- వైఫల్యంలో ఆరు నెలల పాటు సాధారణ జైలు శిక్ష అనుభవవించాలి.

3. క్రిమినల్ అప్పీల్ నంబర్ 749 ఆఫ్ 1991 SLP (Crl) No 431/91 నుండి ఉద్భవించింది అదే క్రిమినల్ ఆప్పీల్లో హై కోర్టు ఇచ్చిన తీర్పుతో ఆంధ్రప్రదేశ్ రాష్టం నంబర్ 618 ఆఫ్ 1989 సెక్షన్ 306, IPC కింద నేరారోపణను పక్కన పెడుతు అప్పీలు చేసినది.

4. ఈ రెండు అప్పీల్ లు హై కోర్టు యొక్క ఉమ్మడి తీర్పు నుండి ఉత్పన్నమవుతాయి. కాబట్టి, మేము ఇక్కడ ఉమ్మడి తీర్పును అందించడం జరిగింది.

5. 19-03-88న ఈ కేసులో బాలకృష్ణమ నాయుడు తన భార్య మరణానికి కారణమై మరో ఇద్ధరి తో కలిసి విచారణ జరిపించబడినట్లు కేసు ఫైల్ ద్వారా తెలుస్తోంది. బాధిత మహిళ ఇంతకు ముందు వేదింపులకు , క్రూరత్వానికి  గురయ్యారు . పై ఆరోపణలపై అప్పీలుదారు మరియు ఇతరులు 302, 304B, 306 మరియు 498A, I.P.C విబాగాల క్రింద నేరాలకు విచారింపబడ్డారు.

6. సెక్షన్ 306, I.P.Cలో వివరించిన నేరం మినహా నేరాలను రూపొందించడానికి అవసరమైన అంశాలు ప్రాసిక్యూషన్ తరుపున హాజరైన అదనపు పబ్లిక్ ప్రసిక్యూటర్ అంగీకరించినట్లు కోర్టు తీర్పు నుండి కనబడుతుంది. విచారణ కోర్టు ముందు ఆడిషనల్  ప్రాసిక్యూటర్ చేసిన రాయితీ విచారణ కోర్టు తీర్పు లోని  8వ పేరాలో ఈ క్రింది విధంగా ఉంది:

అదనపు పబ్లిక్ ప్రసిక్యూటర్ కేసు ఫైల్లోని సాక్ష్యం పైన పేర్కొన్న అభియోగాలను స్థాపించడానికి అవసరమైన ఏ అంశాలు లేవని, అందువల్ల, నిందితులపై అభియోగాలు కొనసాగించలేమని విన్నవించారు .

7. ఏది ఏమైనపటికి, ఈ అభియోగలపై ఈ అప్పీలుదారుని మరియు ఇతరులను దోషులుగా నిర్ధారించడానికి సాక్ష్యం సరిపోదని విచారణ కోర్టు పరిగణించింది. విచారణ కోర్టు యొక్క పరిశీలన   సంబంధిత భాగం క్రింది విధంగ ఉంది:

భారతి తన భర్త లేదా అతని బంధువులు ద్వారా క్రూరత్వం మరియు వేదింపులకు గురైందని, కట్నం అడిగారు అని చెప్పటానికి ఎటువంటి ఆధారాలు  లేవు.

8. పై పరిశీలన పై పర్యవసానంగా, సెక్షన్ 302, 304B మరియు 498A, I.P.C క్రింది నేరాలకు సంబంధించి అప్పీలుదారు మరియు ఇతర ఇద్ధరు నిందితులకు విచారణ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఏది ఏమైనప్పటికి, సెక్షన్ 306, I.P.C క్రింద నేరానికి  అప్పీలుదారు ఒక్కడినీ దోషిగా నిర్ధారించి, అతనకి 5 సంవత్సరాల జైలుశిక్ష మరియు రూ.2,000/- జరిమానా చెల్లించకపోతే ఆరు నెలల సాధారణ జైలు శిక్ష అనుభవంచాలి అని తీర్పు  ఇచ్చింది.

9. విచారణ కోర్టు తీర్పుతో బాదపడుతూ, తన అప్పీలో అప్పీలుదారు మరియు స్టేట్ అప్పీల్ లో ప్రతివాదీ అయిన దోషిగా నిర్ధారించబడిన నిందితుడు ఇ. బాలకృష్ణమ నాయుడు, హై కోర్టు

ముందు తన అప్పీలుకు ప్రాధాన్యతనిచ్చాడు. అందులో పెర్కొన్న కారణాల వల్ల ఇ.బాలకృష్ణమ నాయుడు సెక్షన్ 306, I.P.C కింద నేరానికి పాల్పడలేదు అని మరియు ఆ నేరారోపణ వల్ల విధించిన శిక్షను పక్కన పెట్టి సెక్షన్ 498A, I.P.C కింద అతన్ని దోషిగా నిర్ధారించారు. అందువల్ల, ఈ రెండు విజ్ఞప్తులు , ఒకటి ఇ. బాలకృష్ణమ నాయుడు, మరొకటి రాష్టం అప్పీలు చేశారు.

10. శ్రీ. ఎ.వి. రంగం అప్పీలుదారు తరఫున హాజరైన న్యాయవాది ఇ. బాలకృష్ణమ నాయుడు పైన హై కోర్టు నమోదు చేసిన సెక్షన్ 498ఎ ప్రకారం నేరారోపణ చట్టవిరుద్ధమని సెక్షన్ 498ఎ, ఐపిసి కింద ఈ అప్పీల్ దారు నేరం నుండి విచారణ కోర్టు ద్వారా విముక్తి పొందినారని దానిపై అప్పీల్ వేశారని విచారణ కోర్టు ఇచ్చిన తీర్పు అంతిమంగా మారింది అని వాదించారు. శ్రీ. ఎ.వి. రంగం చేసిన చట్టపరమైన ప్రతిపాదనను వివాదాస్పదం చేయనప్పటికి రాష్టం తరఫు న్యాయవాది, సెక్షన్ 306, I.P.C కింద నేరారోపణను హై కోర్టు రద్దు చేయడం సమర్థించదగ్గది కాదని ట్రయల్ కోర్టు ఆ నిబంధన పై నేరారోపణ సరైన ఆధారంతో చేసిందని వాదించారు.

11 . సెక్షన్ 306, I.P.C కింద నేరారోపణను నమోదు చేయడానికి ఎటువంటి ఆధారాలు లేవని హై కోర్టు తన తీర్పులో చేసిన విస్తృతమైన చర్చల ననుసరించి కేసు వాస్తవాల పై కనుగొంది. హై కోర్టు ఇచ్చిన తీర్మానంలో ఈ క్రింది విధంగా ఉంది: అప్పీలుదారుడు మరణించిన వ్యక్తి పిల్లలను కనలేదని బాధించినప్పటికి మరియు మానసిక వేదన కలిగించినప్పటికి, ఆమె మరణానికి ముందు మృతురాలు పై నిందితుల నుండి వేధింపులు ఉన్నాయని ఎటువంటి ఆధారాలు లేవు. ఆ వేధింపుల కారణంగానే మృతురాలు ఆత్మహత్యకు పాల్పడిందనడానికి అలాంటి ఆధారాలు లేకపోవడంతో నిండతులు మృతురాలి మరణానికి సహకరించారని చెప్పలేం. అయితే ఈ కేసులో P.W.s 2 మరియు 9 ల సాక్ష్యం పిల్లలను కననందుకు అప్పీలుదారు మరణించిన వ్యక్తిని వేదించాడని మరియు ఆమెను ధూషించాడని స్పష్టంగా నిర్ధారించింది కాబట్టి, నిందితుడు సెక్షన్ 498A, I.P.C కింద దోషిగా నిర్దారించబడతాడు. కాబట్టి, సెక్షన్ 306, I.P.C ప్రకారం A1 దోషిగా నిర్దారించబడటాన్ని ప్రక్కన పెట్టాలి.

12. పై నిర్ణయానికి రావడానికి, హై కోర్టు వైద్య సాక్ష్యాధారాలపై కూడా ఆధారపడింది దాని ప్రకారం మరణించిన వ్యక్తి యొక్క శరీరం శుద్ధీకరణ యొక్క అదునాతన దశలో ఉన్నందున మరణానికి ఖచ్చితమైన కారణం కనబడలేదు. ఆప్పీలుదారు ఆమె మరణానికి కారణమయ్యాడని చూపించడానికి ప్రత్యక్ష సాక్ష్యం లేదు

13. ఇరుపక్షాల తరపు న్యాయవాదులను విన్న తరువాత సెక్షన్ 498ఎ కింద అప్పీలుదారు ఇ. బాలకృష్ణమ నాయుడును దోషిగా నిర్ధారిస్తు హైకోర్టు ఇచ్చిన తీర్పు చట్టబద్ధంగా మరియు వాస్తవ పరంగా చెల్లుబాటు కాదని మేము బావిస్తున్నాము. అలాగే, E. బాలకృష్ణమ నాయుడు దాఖలు చేసిన అప్పీలును అనుమతించవలసి ఉంటుంది.

13.రాష్టం అప్పీల్కు వచ్చినప్పుడు, సెక్షన్ 306 కింద నేరారోపణను కొనసాగించేందుకు ప్రాసిక్యూషన్ సమర్పించిన సాక్ష్యం సంతృప్తికరగా మరియు ఆమోదయోగ్యంగా లేనందున హై కోర్టు నిర్ధారణలో జోక్యం చేసుకొనడానికి మాకు ఎటువంటి కారణం కనిపించలేదు. సెక్షన్ 306, I.P.C కింద నేరం నుండి విముక్తి చేయడంలో హై కోర్టు తీర్పు ఏదైనా చట్టవిరుద్ధంగా లేదా వక్రంగా ఉందని చెప్పలేము. కాబట్టి రాష్టం విజ్ఞప్తిని కూడా తిరస్కరించవలసి ఉంటుంధి.

14. ఫలితంగా, సెక్షన్ 498A, I.P.C కింద అప్పీలుదారుని దోషిగా పేర్కొంటూ అప్పీలుదారు ఇ. బాలకృష్ణమ నాయుడు చేసిన అప్పీలులో తీర్పును మరియు దాని కోసం విధించిన శిక్ష పైన పేర్కొన్న కరణాల కోసం ప్రక్కన పెడుతు ఇ. బాలకృష్ణమ నాయుడు యొక్క అప్పీల్ అనుమతించబడుతుంది మరియు అతను ప్రకటింవచబడ్డాడు. రాష్ట్ర అప్పీలు కొట్టివేయబడింది.